1St Happy Work Anniversary. Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 1  సంచిక : 333  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  శుక్రవారం 7 ఫిబ్రవరి 2025  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

- ఏకగ్రీవాలకు ప్రాధాన్యం ఇవ్వండి
- ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే
- రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం
- స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలి
- గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు, ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలి
- నియోజకవర్గాలలో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే

## సర్పంచుల ఎన్నిక

# ఏకగ్రీవం కావాలి



హైదరాబాద్

స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు , ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలని సూచించారు. కులగణన చట్టబద్దం అయినా అవకపోయినా. నియోజకవర్గ స్థాయిలో నలభై రెండు శాతం పదవులు బీసీలకు కేటాయించేలా బాధ్య తను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలని.. సమన్వయం తెచ్చుకోవాలని సూచిం చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను - మిగతా3లో



## కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు

- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు

తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇం టర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీ క్షల నిర్వహణలో ఎలాంటి అవకతవ కలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. - మిగతా3లో

## సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు మరింత న్యాయం



- బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టింది
- ఈ మొత్తం బీసీ సర్వే ప్రక్రియలో పార్టీ, ప్రభుత్వపరంగా కాంగ్రెస్ అధినాయకత్వం చాలా సహకరించింది
- ఏఐసీసీ అగ్రనేతలకు మంత్రి కొండా సురేఖ లేఖ

హైదరాబాద్:

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలకు సోనియా, రాహుల్ గాంధీలకు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీ కులగణనను కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందని స్పష్టం చేశారు. ఇందుకోసం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా శ్రమించారని వెల్లడించారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని బీసీలకు - మిగతా3లో



## బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే

- కులమత ద్వేశాలను కాంగ్రెస్ రెచ్చగొట్టే ప్రయత్నం
- కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది
- మా విధానాలలో “నేషన్ ఫస్ట్” అనే స్ఫూర్తిని పరిగణించాం
- 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసింది
- కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయి
- వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసింది

## ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు

- పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలి
- యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశాం
- అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశాం
- ఉప ఎన్నికలపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్



న్యూఢిల్లీ

ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది, వారిపై అనర్హత వేటుపడాలని చెప్పారు. అదే అంశంపై న్యాయం నిపుణులతో చర్చిస్తామని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరుతానని తెలిపారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని చెప్పారు. యూజీసీ నిబంధనలు మార్చడంపై తమ అభ్యంతరాలు తెలియజేస్తూ ఒక విజ్ఞప్తి అందజేశామని కేటీఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్య హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలోని యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. వైస్ - మిగతా3లో

## కరీంనగర్ శ్రీ భూమి బ్యాంకెట్ హాల్ ను తక్షణమే మూసివేయాలి

**ఫంక్షన్ అయితే రోడ్డుపైనే వందలాది వాహనాలు**
**పట్టించుకోని మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు**
**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**






**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి**

**హైదరాబాదు ఫిబ్రవరి 06** కరీంనగర్ నగరంలోని పదవ డివిజన్ పరిధిలో గల భూమి బ్యాంకెట్ హాల్ పూర్తిగా నిబంధనలు తుంగలో తొక్కుతుందని శు భకార్యాలకు వచ్చేవారు తమ వాహనాలను రోడ్డుపైనే ఉంచడంతో హనుమాన్ నగర్,గణేష్ నగర్, తిరుమల్ నగర్, బాలాజీ నగర్, కోతి రాంపూర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మున్సిపల్, ట్రాఫిక్ పోలీసులు బ్యాంకెట్ హాల్ పై చర్యలు తీసుకోవాలని పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. స్వశక్తి కాలేజ్ ఎదురుగా నుండి పోచమ్మ దేవాలయం వెళ్ళు బైపాస్ రోడ్డులో ఉన్న ఈ బ్యాంకెట్ హాల్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ కానీ, పార్కింగ్ స్థలం కానీ లేదని ఈ బ్యాంకెట్ హాల్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి నా మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు వస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు పై వాహనం పెడితే ఫోటో కొట్టి చలాన్ లు వేసే ట్రాఫిక్ పోలీసులకు బ్యాంకెట్ హాలు ముందు రోడ్డుపై వందల వాహనాలు కనిపించకపోవడం విచిత్రంగా ఉందన్నారు. ఫంక్షన్ అయితే ఈ రహదారిపై నుండి ప్రజలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు ను ఆక్రమించి రోడ్డు వెంట కార్లు, మోటార్ సైకిల్ లు నిలిపి వేస్తున్నారని దీంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. ఫంక్షన్ ల కోసం బుక్ చేసుకుంటే లక్షల రూపాయలు వసూలు చేస్తున్న బ్యాంకెట్ హాల్, ఫంక్షన్ హాల్ యజమానులు కనీస వసతులు కల్పించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నగరంలో బ్యాంకెట్ హాలు,ఫంక్షన్ హాల్స్ లో చాలా వాటికి పార్కింగ్ స్థలాలు, కనీస వసతులు, ఫైర్ సేఫ్టీ లేవని ఏదైనా ప్రమాదం జరిగితే ఎంత ప్రాణ ఆస్తి నష్టం జరుగుతుందో ఊహించలేమని వెంటనే పార్కింగ్ స్థలాలు లేని, ప్రభుత్వ నిబంధనలు పాటించని వాటిని గుర్తించి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి భూమి బ్యాంకెట్ హాలు ను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని పైడిపల్లి రాజు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.






# బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే



**న్యూఢిల్లీ :** సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.

**బాబా సాహెబ్ ఆలోచనలు..**

మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

**రంగులు మార్చడంలో..**

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

**నెహ్రూ సమయంలో కూడా..**

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్ని ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.

**రాజ్యాంగ స్ఫూర్తిని..**

వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

**దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులకు..**


గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము. ఒడిశాలోని హరిదాస్‌పూర్-పారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అసోంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

# షేక్ సాబీర్ అలీ కాటి పల్లి రాజు లు అరెస్టు

**సామాజిక కార్యకర్తల ముసుగులో అక్రమాలు**

**చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా శిక్ష తప్పదు**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 06:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటి పల్లి రాజు లను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఎండి ఆరిఫుద్దీన్ అనే వ్యక్తి తనకు చెందిన సర్వే నెంబర్ 464 లోని ప్లాట్ నెంబర్ 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు కాటిపల్లి సంధ్య కాటిపల్లి లక్ష్మి అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి మద్దతుగా సామాజిక వేత్త ల ముసుగులో షేక్ సాబీర్ అలీ కాటి పల్లి రాజు అనే వ్యక్తులు భూ యజమానిని భయభ్రాంతులకు గురి చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యంగా సామాజిక వేత్తల ముసుగులో ఎన్నో అక్రమాలు చేసిన షేక్ సాబీర్ అలీపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజికవేత్త ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న షేక్ సాబీర్ అలీ, తనది కాని భూమిపై కబ్జాకు ప్రయత్నించిన కాటిపల్లి రాజు పై పలు ఫిర్యాదులు రావడంతో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తల దూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో బాధితులు ఫిర్యాదు చేశారని గతంలో కూడా జమ్మికుంట పోలీసు స్టేషన్ లో షేక్ సాబీర్ అలీ, కాటి పల్లి రాజు లపై పలు కేసులు ఉన్నాయని ఇలాంటి వారు సమాజంలో ఉండడం శ్రేయస్కరం కాదని సిఐ తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుకు పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# వన్ టైమ్ టోల్ పాస్

**న్యూఢిల్లీ :** జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ. 1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్ట్‌ట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది. దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళు లో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.




## ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే

**తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత**

**ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి.**




**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ చాలా బలంగా ఉందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు.

అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. ఆప్, బీజేపీపై మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు.. ఓటర్లకు నగదు పంచి.. ఎన్నికల విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయన్నారు. తాను ఈ ఎగ్జిట్ పోల్స్‌ను విశ్వసించనన్నారు. ప్రజా తీర్పు.. బీజేపీ, ఆప్‌కు వ్యతిరేకంగా రానుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోందని ఎంపీ ప్రమోదు తివారీ వెల్లడించారు. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీనే విజయం సాధిస్తుందంటూ దాదాపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ ఘన విజయం సాధిస్తుందని ప్రకటించింది. అంతేకాదు.. ఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో ఆప్‌కి, బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో సోదాహరణగా ఈ సర్వే వివరించింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందీప్ దీక్షిత్, బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ బరిలో నిలిచారు.?

## ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ



**న్యూఢిల్లీ :** విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు పరీక్షల సీజన్‌లో ప్రధాన మంత్రి మోదీ ఏటా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ ఇన్విటేషన్ పలికారు. 'పరీక్షల సీజన్ తిరిగి వచ్చేసింది. పరీక్షా పే చర్చ ఈ ఏడాది కూడా మీ ముందుకొస్తుంది. అయితే ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం. ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు. పరీక్ష పే చర్చ కార్యక్రమానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను స్వాగతిస్తున్నా. రండి.. ప్రధాని మోడీతో కలిసి ఒత్తిడిని తగ్గించుకుందాం. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10న ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది' అని తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్టులో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అందరికీ ఆహ్వానం పలికారు. కాగా ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు పరీక్ష పే చర్చ 2025 కార్యక్రమానికి బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గొనున్నట్లు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. వీరిలో సద్గురు జగ్గీ వాసుదేవ్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, 12 ఫెయిల్ నటుడు విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. ఈ పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపేందుకు వస్తున్నారు.

## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం.. పైలెట్లకు తీవ్ర గాయాలు..



వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.

**ప్రమాదానికి కారణమిదేనా..**

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్.. నలుగురు మావోలు మృతి

ఛత్తీస్‌గడ్ : వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.

## మెట్ పల్లి పట్టణంలో డ్రోన్ సర్వే ను

# పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ బి.గౌతం రెడ్డి







**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 06:** అమృత్ 2.0 క్రింద మెట్ పల్లి పట్టణంలో నూతన మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ద్వారా సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్ మెంట్ వారిచే సర్వే నిర్వహించాలని ప్రభుత్వం అదేశించినందున అట్టి ఆదేశాల మేరకు పట్టణంలో ప్రారంభమైన డ్రోన్ సర్వేను మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. పట్టణములో 50 సర్వే పాయింట్ లు గుర్తించామని అని తెలియజేస్తూ ఇట్టి సర్వే కు పట్టణ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి పట్టణంలో పారిశు ద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, మేనేజర్ వెంకటలక్ష్మి, టిపిఓ రాజేంద్రప్రసాద్, ఏ.ఈ తిరుపతి, ఆరో మీర్జా అజ్మతుల్లా బెగ్, ఇంచార్జి సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్,శివ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కుల గణన చేసిన తీరు సరైనది కాదు.?

- బీసీ,ఎస్సీ,ఎస్టీ ల జనాభా తగ్గినట్లు చూపుతూ ఓసిల జనాభా పెరుగుదల ఎలా సాధ్యపడింది?
- రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పి తీరాలి.?
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 06**
మన దేశంలో జనాభా లెక్కలను ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి చేస్తారని జనాభా ప్రాతిపదికన లెక్కించిన ప్రతీ సారి జనాభా శాతం పెరుగుతుంటుంది,కాని మన తెలంగాణలో కుల గణన చేసినప్పుడు బీసీ,ఎస్సీ,ఎస్టీ ల జనాభా తగ్గి కేవలం ఓసిల జనాభా మాత్రం పెరిగే విధంగా కుల గణన చేయడం జరిగిందని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధమైన కులగణన సరియైనదా?కాదా? అనే అనుమాలున్నాయని తెలిపారు.ఇది సరియైనది కానప్పుడు ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఈ ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం ఉందని తెలిపారు. అదే విధంగా బీసీలు ఎందరున్నా ఎలక్షన్ మానిఫెస్టో లో కేవలం 42 శాతం మాత్రమే రిజర్వేషన్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారని మరీ 56.3 శాతం జనాభా కి 42 శాతం ఇవ్వడం సరికాదని,మేం ఎంతో మాకంత రావాలిసిందేనని మండిపడ్డారు.అదేవిధంగా ఓబీసీలకి విద్య,ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లో మా జనాభా అనుగుణంగా రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. మరీ దాని గురుంచి మాట్లాడిందే లేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో చేసిన డేటాను చెప్పడేమా..! కార్యాచరణ చేయడానికి తావు ఉందా లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్,కరీంనగర్ జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ పాల్గొన్నారు

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మి జనగామ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్



**షణ్ముఖ వెలుగు హైదరాబాద్ సర్కిల్ ప్రతినిధి 06:** కుల గణన బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ రంగు భాల లక్ష్మి, విరి మీరు వెంట జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్ కుమార్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కుల గణన ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నిర్మల మహేందర్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి 06:** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ,ఎస్సీ వర్గీకరణ బిల్లులు శాసన మండలిలో మరియు శాసనసభలో ఆమోదం పొందిన తరుణంలో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మీర్ పేట్ ఎస్ బి కాలనీ నాలుగో డివిజన్ మెయిన్ రోడ్ లో గల ప్రధాన కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నిర్మల మహేందర్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ శ్రీనివాస్ వెంకటేష్ సురేష్ ఆకాష్ కిషోర్ జానీ రాజ్య టిల్లు నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కమ్మరి పేటలో కుక్కల దాడిలో బైరి లింగన్న కు చెందిన మేకలు గొర్రెలు మృతి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 06:** జగిత్యాల జిల్లా భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన బైరి లింగన్న కు చెందిన సుమారు 45 గొర్రెలు మేకల పై కుక్కలు దాడి చేయడంతో మృత్యువాత పడ్డాయి. విషయం తెలుసుకున్న భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి లింగన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా నష్ట పరిహారం అందేలా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు కుక్కల దాడిలో చనిపోయిన మేకలు గొర్రెల విలువ దాదాపు నాలుగున్నర లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు బైరి లింగన్న నరేష్ రెడ్డి కి తెలియజేశారు .పరామర్శించిన వారిలో నరేష్ రెడ్డి తో పాటు కమ్మరి పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క తిరుపతి బక్కూరి నరేష్ ఉరుమడ్ల లక్ష్మణ్ రెండ్ల మధు బర్కం శేఖర్ పెద్ది రెడ్డి స్వామి రెడ్డి సంజీవ్ తదితరులు ఉన్నారు.

## చిరుతల రామాయణం మాస్టారు శ్రీ పాద చంద్రయ్య ఆకస్మిక మృతి- పలువురి సంతాపం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 06:** గత పాతికేళ్ల క్రితం చిరుతల రామాయణం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఎంతో క్రేజీ ఉండేది. అలాంటి చిరుతల రామాయణం గ్రామీణ ప్రజలకు అలవోకగా నేర్పి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీపాద చంద్రయ్య చిరుతల రామాయణం గురువు గుండెపోటుతో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలియగానే చిరుతల రామాయణం నేర్చుకున్న అతనికి శిష్యులు అతని అభిమానులు ఆయన అంత్యక్రియల్లో పాల్గొనడం కాక ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. చంద్రయ్య చిరుతల రామాయణాన్ని కళ్ళకు కట్టినట్టుగా నాటి రామాయణాన్ని ప్రజలకు ప్రదర్శించి భక్తి పారవశ్యంలో మునిగి పోయేలా చేసేవారు అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పౌరాణిక నాటక కళా రంగాన్ని అతని వారసత్వంగా పెద్ద కుమారుడైన రమేష్ కలలను నేర్చుకున్నాడు. అంతేగాక డోలక్ వాయించడంలో ఎంతో నేర్పరి. ఆయన అనేకచోట్ల భజన పోటీలకు వెళ్లి తన డెవలప్ విన్యాసాన్ని ప్రదర్శించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో బహుమతులు అందుకున్నారు. రమేష్ తండ్రి చంద్రయ్య మృతి చెందడన్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి సీనియర్ నాయకుడు మోతి తిరుపతి,ఆ గ్రామం మాజీ సర్పంచ్ లు వివిధ పార్టీల నాయకులు సీనియర్ కళాకారులు జర్నలిస్టులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

## ప్రభుత్వ స్థలాల్లో మట్టి నింపుతున్న

# లారీలను సీజ్ చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 06:** రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం నిన్న రాత్రి రెండు గంటల సమయంలో రెవెన్యూ అధికారులు మరియు డిఆర్ఎఫ్ సంయుక్తంగా అర్ధరాత్రి మట్టి నింపుతున్న ఏడు టిప్పర్లను పట్టుకున్నారు. ఉదయం టిఆర్ఎస్ మరియు రెవెన్యూ అధికారులు పట్టుకున్న ప్రదేశానికి వెళ్లి విచారించగా ఆ యొక్క స్థలం సర్వేనెంబర్ 325 పట్టా స్థలము మరియు దానికి అనుకొని ఉన్న సర్వే నెంబర్ 307 ప్రభుత్వ భూమిలో డంపింగ్ చేస్తున్నట్టు తెలుసుకున్నారు. అక్రమంగా ప్రభుత్వ భూమిలో టిప్పర్లతో మట్టి నింపుతున్న 7 టిప్పర్లను జగద్గిరిగుట్ట పోలీసులకు అప్పగించారు. వారి ఏడుగురి పైన ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 119/2025 కేసు నమోదు చేసి ఐదుగురిని రిమాండ్ కు తీసుకున్నారు మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు తెలిపారు. చెరువులు ప్రభుత్వ స్థలాల్లో మట్టి గృహ సంబంధ వ్యర్థ పదార్థాలు అక్రమంగా పోసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టిందని కబ్జాదారుల పై ల్యాండ్ గ్రాబర్ షీట్లు తెరిచినా కబ్జాలు ఆగట్లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరం 36 వ వార్షికోత్సవం





**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ఫిబ్రవరి:06 :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరం 36 వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం రోజున శ్రీ సుదర్శన నరసింహ హవనం కార్యక్రమం నిర్వహించారు . ఈ సుదర్శన నరసింహావన కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోషాచారి మరియు వేద పండితులు నిఖిల్ ఆచారి, రఘునందన్ ఆచారి, వెంకటాచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోవన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విద్యార్థులకు స్టడీ చైర్ ప్యాడ్ లను బహుకరించిన ఎంపీడీవో శంకరయ్య



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధం అవుతున్నారని, అలాగే విద్యార్థులను ప్రోత్సహించడం కోసం అడ్డగూడూరు ఎంపీడీవో శంకరయ్య మండల పరిధిలోని చిన్న పాడిశాల గ్రామంలో మంటిపల్లి స్పందన అనే విద్యార్థి ఇంటికి ఆకస్మికంగా చేరుకొని పదవ తరగతి పరీక్షకు ప్రిపేర్ ఎలా అవుతున్నారని తెలుసుకొని అవసరమైన సలహాలను ఇచ్చి ప్రోత్సాహకంగా ఉండడం కోసం ఎంపీడీవో శంకరయ్య సొంత డబ్బులతో స్టడీ చైర్ , ఫ్యాడును బహుకరించారు. అదే గ్రామంలో లొడంగి ఉమా, ననుబోతు నవీన్ ఇంటి దగ్గరికి వెళ్లి వారి ప్రిపరేషన్ పరిశీలించి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, జడ్పీ హెచ్ ఎస్ చౌళ్ల రామారం ఉపాధ్యాయులు స్వప్న, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో నులి పురుగుల నివారణపై అవగాహన సదస్సు




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 06:** జమ్మికుంట మండల వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు, జూనియర్ కళాశాలల అధ్యాపకులకు, గ్రామీణ పట్టణ ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తలకు అవగహన సదస్సు నిర్వహించారు. ఈ ఆరోగ్య అవగహన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హుజురాబాద్ డిప్యూటీ బియ్యం హెచ్ ఓ డాక్టర్ చందు మండల ఎడ్యుకేషన్ అధికారి హేమలత ఎంపీఓ హేమలత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు హాజరై ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నులి పురుగుల వలన కలిగే ఇబ్బందులు గురించి నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత, తరచూ కడుపు నొప్పితో బాధ పడడం వంటి వివరిస్తూ వాటికి సంబంధించి తగు జాగ్రత్తలు నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినకూడదని బయట చేసే తినుబండారాలు కలుషిత ఆహార పదార్థాలు తినకూడదని సరైన పద్ధతిలో హ్యాండ్ వాష్ టెక్నిక్ చేయాలని అని వివరించారు

1 నుండి 19 సంవత్సర పిల్లలందరికి ఆల్బెన్ డా జోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున తప్పకుండా పిల్లలందరికీ వేయించాలని సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర మరియు 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి 400 యం జి మాత్ర వేయాలని అన్నారు. తప్పి పోయిన పిల్లలకు ఈ నెల 17వ తారీఖున మల్లి వేయడం జరుగుతుంది. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైద్యులు రాజేష్, చందన , హెల్త్ ఎడ్యుకేటర్స్ ప్రతాప్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ అరుణ, రత్నకుమారి, కుసుమకుమారి అన్ని పాఠశాలల ,కళాశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మహాదేవ్ పూర్ జడ్పీ హెచ్ ఎస్ బాలికలు



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 06:** మహాదేవ్ పూర్ బాలికల ఉన్నత పాఠశాల నుండి వసంత అనుజ్ఞ ఎనిమిదవ తరగతి మరియు నారిశెట్టి అక్షిత ఎంపికయ్యారు వీరు సాధించిన విజయానికి అభినందిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు మడక మధు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించడానికి ఎన్ఎంఎం ఎస్ పరీక్షలో అర్హత సాధించడం చాలా గర్వకారణమని విద్యార్థులు పట్టుదలతో శ్రమిస్తే వారి జీవితాల్లో విజయాలు సాధించడం కష్టం కాదన్నారు. ఉపాధ్యాయులు మడక మధు విద్యార్థుల పట్ల క్రమశిక్షణ తో ప్రత్యేక తరగతులు నిర్వహించినందు వలన మంచి ఫలితాలు వచ్చాయని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి సరిత మరియు ఉపాధ్యాయ బృందం ఎం మదు సుధారాణి సరితా దేవి ఓలిపాషా శ్రీనివాస్ వసుధ ప్రియా మరియు ఉపాధ్యాయు బృందం వీరేశం సమ్మయ్య లీలా రాణి రజిత ఫర్జానా కౌసర్ షాహిదా బేగం ప్రసూన పూర్ణిమ దీపిక ఆంజనేయులు పాల్గొన్నారు.

## వీణ వంక మండలంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలు



**షణ్ముఖ వెలుగు వీణ వంక మండల ప్రతినిధి ఫిబ్రవరి 06:** వీణ వంక మండలం బేతిగల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా మడ్డి అనిల్, ప్రధాన కార్యదర్శిగా ముక్క ప్రభాకర్ లు కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆలేటి శ్రీ పాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా పంజాల శ్రీకాంత్ లు ఎలాబాక గ్రామ అధ్యక్షులుగా తోకల సంపత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా ఏలవేణి సాయి కుమార్ లు నర్సింహులు పల్లి గ్రామ అధ్యక్షులుగా రాచపల్లి సంపత్ ప్రధాన కార్యదర్శి గా రాయన వేన నాగయ్య లు మల్లన్న పల్లి గ్రామ అధ్యక్షులు గా మండల గట్టయ్య ప్రధాన కార్యదర్శిగా బొబ్బల కొండల్ రెడ్డి లు ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘు పాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, టీ పీసీసీ సభ్యుల కర్ర భగవాన్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, నల్ల కొండల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మసాడి చొక్కా రావు,మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నల్లగొని సతీష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతరవెన సతీష్ నల్లగొని వీరయ్య, పత్తి సమ్మి రెడ్డి, పార్లపల్లి ప్రసాద్, పర్లపెల్లి రమేష్ అంబాల నవీన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## తాకట్టు పెట్టిన
# నగలతో ఉడాయించిన నగల వ్యాపారి








- బాధితుల తాకట్టు నగలు, చెల్లించిన డబ్బుతో ఉడాయించిన వైనం
- మొత్తం విలువ సుమారు రూ. 1.35 కోట్లు ఉంటుందని అంచనా
- జగద్గిరిగుట్ట పిఎస్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన
- పోలీసులను ఆశ్రయించినా ఫలితం శూన్యం
- వారం రోజులుగా పిఎస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న బాధితులు
- ఉచిత సలహాలు ఇస్తున్నారంటూ బాధితుల ఆవేదన

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 06:** అవసరానికి ఇంట్లో, ఒంటి మీద ఉన్న బంగారు వెండి నగలను తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్న అమాయకుల తో పాటు నూతన నగల కోసం అడ్వాన్సు గా ఇచ్చిన డబ్బులు తీసుకొని ఓ నగల వ్యాపారి ఉడాయించిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

**ఈ మేరకు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...**

గాజులరామారంలోని చంద్రగిరి నగర్ లో ఓం ప్రకాష్ షిరిడి అనే వ్యక్తి శ్రీ శివ జ్యువెలర్స్ ( నగల తనఖా దుకాణం) నిర్వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ప్రజలు వారి అవసరాలు నిమిత్తం పలువురు బంగారు, వెండి నగలను సదరు దుకాణంలో తనఖా పెట్టి డబ్బులు తీసుకున్నారు. అంతే కాకుండా ఇంకొందరు నూతన బంగారు, వెండి ఆభరణాల కోసం నిర్వాహకుడికి ముందుగానే డబ్బులు చెల్లించారు. బంగారు వెండి ఆభరణాలు తనఖా పెట్టి రుణాన్ని పొందిన వారిలో కొందరు తిరిగి పాక్షికంగా డబ్బులు చెల్లించగా, ఇంకొందరు తమ ఆభరణాలను తిరిగి ఇచ్చేయాలని పూర్తి మొత్తాన్ని సదరు వ్యాపారస్తుడికి చెల్లించారు. దీనిని అదునుగా చేసుకున్న సదరు వ్యాపారి దుకాణాన్ని మూసేసి జనవరి 25 వ తేదీన జెండా ఎత్తేసి కుటుంబంతో సహా పరారయ్యాడు.

అంతే కాకుండా ఇటీవల దుకాణం పేరును కూడా శ్రీ శివం జువెలర్స్, ఫాన్ బ్రోకర్స్ గా మార్చాడని బాధితులు తెలిపారు. విషయం తెలుసుకున్న బాధితులు జనవరి 28వ తేదీన లబోదిబోమంటూ జగద్గిరిగుట్ట పోలీసులను ఆశ్రయించి 28వ తేదీన లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు అందించగా వారు ఫిర్యాదును స్వీకరించకపోగా ఉచిత సలహాలు ఇస్తున్నారని, ఏమి చేయాలో తమకు తోచడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పటి నుంచి ప్రతిరోజు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఎటువంటి ఫలితం లేదని బాధితులు తెలిపారు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు సుమారు 130 తులాల బంగారు ఆభరణాలతో పాటు వెండి ఆభరణాలు కూడా ఉన్నాయని వాటి విలువ సుమారు 1.35 కోట్లు ఉంటుందని వారు తెలిపారు. చంద్రగిరి నగర్ లో నివాసముంటున్న ఓం ప్రకాష్ సిర్వి సోదరుడిని గత 2 రోజుల నుంచి పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి కూర్చోబెట్టి తన అన్న ఆచూకీ తెలపాలని చెబుతున్నారే తప్ప ఆపై ఆచూకీ కోసం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ ఫిర్యాదును తీసుకొని సరైన రీతిలో విచారించి పరారైన వ్యక్తిని పట్టుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**బాధితుల సమాచారం మేరకు తీసుకున్న వివరాలు...**

గాజులరామారం పీపీ నగర్ కు చెందిన షేక్ రెహానా బేగం (43) సదరు దుకాణంలో 6.5 తులాల బంగారం, 25 తులాల వెండి తనఖా పెట్టి రూ.2,15,000 రుణాన్ని పొందింది. తిరిగి రూ. 80,000 చెల్లించింది. మిగిలిన డబ్బు తిరిగి ఇచ్చిన అనంతరం ఆభరణాలు తిరిగి ఇస్తానని నమ్మబలికాడు. సుభాష్ చంద్రబోస్ నగర్ కు చెందిన మహ్మద్ బీ (41) తులం బంగారం తనఖా పెట్టి రూ. 30,000 తీసుకొని చెల్లించినా బంగారం ఇవ్వలేదు. బాబా సోలానీ నగర్ బోరబండ కు చెందిన మహమ్మద్ మాలిక్ (42) కూడా తులం బంగారం తనఖా పెట్టి రూ. 30,000 తీసుకొని చెల్లించిన బంగారం ఇవ్వలేదు. మెదక్ జిల్లా గోమారం లోని న్యూ బిసి కాలనీకి చెందిన మహమ్మద్ పాషా (49) నూతన బంగారు గొలుసు కోసం రూ.1,28,000 ముందుగానే చెల్లించింది. సూరారం శివాలయ నగర్ కు చెందిన కమర్ సుల్తానా (51) 5 తులాల నూతన బంగారు ఆభరణాల కోసం 5.3,80,000 ముందుగానే చెల్లించింది. గాజులరామారం లోని పీపీ నగర్ కు చెందిన సయ్యద్ ఇలియాస్ (30) 15 తులాలు, హబీబా (46) 4 తులాలు, సఫియా మతీన్ (52) తులం బంగారం, సుభాష్ చంద్రబోస్ నా వరకు చెందిన రాజియా బీ (42) మూడు తులాలు, బీదర్ లోని చంబోలికి చెందిన సాలియా బేగం (25) 7 గ్రాములు బంగారాన్ని తాకట్టు పెట్టారు. చంద్రగిరి నగర్ కు చెందిన మెరాజ్ బేగం (43) 7 తులాల బంగారం తాకట్టు పెట్టి అతని వద్ద నుంచి రూ.2,10,000 రుణాన్ని తీసుకొని తిరిగి రూ.78,000 చెల్లించింది. అలాగే పోలీస్ పటేల్ రేఖ (33) తాను తాకట్టు పెట్టిన మూడు గ్రాముల బంగారానికి రూ. 25,000 చెల్లించింది. అంతేకాకుండా పరిసర ప్రాంతాలకు చెందిన భరత్ కుమార్ 10 తులాలు, సాంసంగ్ 5 కులాలు, ఉమాదేవి 1.25 తులాలు, యాదగిరిరావు 6.3 తులాలు, రజిత 3 తులాలు, వి. సురేష్ 5 తులాలు, సూరి 2.5 తులాల బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టినట్లుగా తెలిపారు.

## అంగరంగ వైభవంగా
# అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు







- అయ్యప్పకు ప్రత్యేక పూజలు
- 108 కలశాలతో ఘటాభిషేకం
- ఆలయంలో అన్నదానం
- దివ్య పడిపూజ మహోత్సవానికి హాజరైన భక్తులు


**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 06:** కమలా పూర్ మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఆలయ పూజారి ఇందుర్తి జానకి రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం గణపతి హోమం, అష్టోత్తర పూజలు, 108 కలశాలతో ఘటాభిషేకం నిర్వహించి అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేపట్టారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం నిర్వహించగా, సాయంత్రం దివ్య పడిపూజ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేద మంత్రోచ్ఛారణ ల నడుమ అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి పడిపూజ మహోత్సవాన్ని కొనసాగించారు. పలు రకాల అభిషేకాలు నిర్వహించి అయ్యప్పను పూజించగా, భక్తులు భక్తి శ్రద్ధలతో భోజనాలు చేసి స్వామిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తవుటం కరుణాకర్, మౌటం కుమారస్వామి, భూపతి శివశంకర్, విద్యాసాగర్, జక్కు కృష్ణమూర్తి, సదాచారి, సమ్మయ్య గౌడ్, సుధాకర్, నంగునూరు సాగర్, చీరాల సాంబయ్య, నాగేందర్, రాజేశం, హరి, నరేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, భక్తులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి చేయూత







పది వేల నూట పదహారు వితరణ చేసిన గంట్ల సుధాకర్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, జనవరి 06:** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ముదిరాజ్ కమ్యూనిటీ వారు నిర్మించ తలపెట్టిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, ముదిరాజ్ పెద్దల కోరిక మేరకు స్పందించిన మరిపెడ మాజీ ఉప సర్పంచ్ సీనియర్ రాజకీయ నాయకులు గంట్ల సుధాకర్ రెడ్డి తన వంతు చేయూత గా పది వేల నూట పదహారు రూపాయలు అందించారు. మాజీ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి రూ 5 వేలు, 7 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఊరుగొండ శ్రీనివాస్ రూ. 5 వేలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ముదిరాజ్ లకు అభినందనలు తెలిపారు, ఇలాంటి దైవిక కార్యక్రమాలతో గ్రామంలో మంచి వాతావరణం నెలకొని ప్రజల మధ్య ఐక్యత ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్,మాజీ వార్డ్ కౌన్సిలర్ బయ్య బిక్షం, మున్సిపాలిటీ ముదిరాజ్ పెద్దలు సుంకరి ఉప్పలయ్య, తమ్మనబోయిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఆది బసవేశ్వర ఆలయంలో సిసి బెడ్ నిర్మాణం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 6:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఆది బసవేశ్వర స్వామి గుడి చుట్టూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో సిసి బెడ్ నిర్మాణం పనులు మొదలు అయ్యాయి.సిసి బెడ్ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డికి,శ్రీహరి రాజుకు శివ స్వాములు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందు, ఆది బసవేశ్వర స్వామి కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు మరియు శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.